1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | అక్టోబర్ 25, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌నాయకుడు మృతి

నవతెలంగాణ -నకిరేకల్


మండలంలోని పాలెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్లపల్లి నరసింహ మృతి చెందారు. మంగళవారం ఆపార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కరల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ శంకర్ గౌడ్, నాయకులు చింత పున్నమయ్య, మాచర్ల శేఖర్ , వార్డు మేంబర్ కోరే రామకృష్ణ , కళ్ళేపల్లి ఇస్తారి , కళ్ళేపల్లి యాదయ్య , కళ్ళేపల్లి వెంకన్న , కళ్ళేపల్లి అయోధ్య , మేకల నాగయ్య , రాములు , గోవర్ధన్ , యం.డి యూసుఫ్ పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన దుబ్బా రూప అశోక్ సుందర్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టర్



నల్లగొండ పట్టణ బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు దుబ్బా రూప అశోక్ సుందర్, మన్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ దుబ్బా అశోక్ సుందర్ హైదరబాద్ లోని టీపీసీసీ స్టార్ట్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంతకాలం బీఆర్ఎస్‌లో కొనసాగి తిరిగి సొంత గూటికి చేరారు.ఈ కార్యకరంలో మన్సిపాల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



అంతా వారిష్టం..?

- సాగర్ చెక్ పోస్టు వద్ద భారీగా వసూళ్లు
- కాగితాలు పక్కాగా ఉన్నా రూ.1000 కట్టాల్సిందే..!
- సాగర్ ఆర్టీఏ చెక్‌పోస్టులో ఆగని అవినీతి
- లారీ డ్రైవర్ల నుంచి భారీగా వసూలు

నాగార్జున సాగర్ చెక్ పోస్టు వద్దఅక్రమాలు భారీగా జరుగుతున్నాయి.కాగితాలు పక్కాగా ఉన్నా రూ.1000 కట్టాల్సిందే.. లారీ డ్రైవర్ల నుంచి భారీగా వసూలు చేస్తున్నారు.కాతాలు డాక్యుమెంట్లు తప్పుగా ఉంటే ఫైన్ తీసుకునేటప్పుడు ఆన్ లైన్ ద్వారా రిసిప్ట్ ఇవ్వాలి. కానీ ఫైన్ డబ్బులు చెక్ పోస్టులో ఒక చిన్న పాటి హుండీ తయారు చేసి దానిని ఒక సంచిలో పెట్టి కనబడకుండా టేబుల్ పై పెడతారు. వాహన దారులు నుంచి వసూలు చేసిన డబ్బులు లెక్క పెట్టి హుండీలో వేస్తారు.ఇదేంటని అడిగిన వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నారు.

నవతెలంగాణ -పెద్దవూర

పెద్దవూర మండలం నాగార్జున సాగర్ చెక్ పోస్టు వద్దఅక్రమాలు భారీగా జరుగుతున్నాయి. జీఎస్టీ తర్వాత తీసుకున్న నిర్ణయాల వల్ల అవినీతి కట్టడైందని అందరూ భావించారు. కానీ ఆ చెక్‌పోస్టులో అదే అవినీతి సాగుతోంది.వేకువజామునుంచే అనధికారికంగా 800 నుంచి 1000 రూపాయలు వసూలు చేస్తున్నారు.సాగర్ చెక్ పోస్టువద్ద ఆంధ్ర నుంచి వచ్చే భారీ వాహనాల తనిఖీలు జరుగుతుంటాయి. ఇక్కడ లారీ డ్రైవర్ల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి..కాగితాలు డాక్యుమెంట్లు తప్పుగా ఉంటే ఫైన్ తీసుకునేటప్పుడు ఆన్ లైన్ ద్వారా రిసిప్ట్ ఇవ్వాలి. కానీ ఫైన్ డబ్బులు చెక్ పోస్టులో ఒక చిన్న పాటి హుండీ తయారు చేసి దానిని ఒక సంచిలో పెట్టి కన బడకుండా టేబుల్ పై పెడతారు. వాహన దారులు నుంచి వసూలు చేసిన డబ్బులు లెక్క పెట్టి హుండీలో వేస్తారు. అది చూసిన మీడియా వాళ్లు అడిగితే లోనికి వచ్చి మాతో గొడవ పడి మామూళ్లు అడుగుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇలాంటి సంఘటన ఈ నెల 22 తేదిన జరిగింది. మాచర్ల కు చెందిన ఒక బొలెరో వాహనం డాక్యుమెంట్లు సరిగా ఉన్నా ఫైన్ కట్టాల్సిందే అంటూ ఇబ్బందులకు గురిచేశారు. రూ..600 ఇస్తేనే పంపిస్తాను లేకుంటే లేదంటూ వెహికిల్ డ్రైవర్‌ను ఇబ్బందులకు గురి చేశారు. ఈవిషయం పెద్దవూరలో తెలిసిన ఒక మీడియా మిత్రునికి వెహికిల్ డ్రైవర్ సమాచారం ఇవ్వగా అక్కడిన వచ్చి చూడగా డాక్యుమెంట్లు సరిగా ఉన్నా ఎందుకు డబ్బులు ఇవ్వాలని మీడియా వ్యక్తి అడుగగా అతని పై గొడవకు దిగిమామూళ్లు అడుగుతావా అంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన జరిగింది.అయితే చెక్ పోస్టు లో ఒక సంచి లో చిన్న హుండీ కనబడింది. చెక్ పోస్టులో హుండీ ఎందుకు ఉందని అడిగితే 'అంతా మాఇష్టం మీరెవరు అడిగేది' అని అంటూ గొడవ పడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. జరిగినదంత సాగర్ ఎస్ఐ చెప్పిన తరువాత మీడియా వారిని పంపించారు. ఇలాంటి సంఘటనలు గతంలో చాలా జరిగాయి.లారీ డ్రైవర్ల నుంచి, నిర్దేశిత మొత్తం కాకుండా.. భారీగా వసూలు చేస్తున్నా.. అధికారులు పట్టించుకోకపోవడం లేదని విమర్శలకు దారితీస్తోంది. చెక్‌పోస్టు వద్ద నిరంతరం నిఘా ఏర్పాటుచేస్తున్న అవినీతికి అడ్డుకట్ట వేయలేక పోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అంతే కాకుండా చెకపోస్టు వద్దు డ్యూటీ చేయాలిసిన సిబ్బంది బయట చెట్టుకింద ఒకరు, లోపల ఆఫీస్‌లో మరొకరు నిద్ర పోతున్నారు. గొడవ జరుగుతున్న పట్టింపు లేదు. చాలా సేపటికి నిద్ర మేల్కొని బయటకు వచ్చి గొడవ ఏందీ? డబ్బులు కట్టాల్సిందే అని హుండీ చూపిస్తున్నారు. అందరు దేవునివద్ద హుండీలో వేసినట్లు వాహనదారులందరు చెక్ పోస్టు హుండీలో వేసి వెళుతున్నారు. ఇదేమని అడిగితె పోలీసులకు చెప్పి బెదిరిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు. కొందరు అన్ని కాగితాలు సక్రమంగా ఉన్నా వాహనాన్ని బట్టి 600 నుంచి 1000 వరకు వసూలు చేస్తున్నారని చెపుతున్నారు. గట్టిగా అడిగితె ఇక్కడింతే డబ్బులు కట్టాల్సిందే అని ఖరాఖండిగా చెపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.చెక్‌పోస్టులో ఆర్ టి ఏ కార్యాలయంలో అవినీతి జరుగుతున్నట్లు తెలిసిన సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోని కోవడం లేదు.ఇప్పటి కైనా అధికారులు అక్కడ అవినీతి జరుగ కుండా చర్యలు తీసుకోవాలని, అక్కడ చెక్ పోస్టును ఉన్నతధికారులు తనిఖీ చేయాలని అవినీతిని అరి కట్టాలని వాహన దారులు కోరురున్నారు. లేని పక్షంలో ఇక్కడే ధర్నాలు చేస్తామని వాహన దారులు చెపుతుందడం విశేషం.

డాక్యుమెంట్లు పక్కగా ఉన్నా 600లు వసూలు చేశారు
కంచర్ల రమేష్ మాచర్ల మండలం,సిరిగిరిపహాడ్



నేను నల్గొండ ఫంక్షన్‌కు వెళు తున్నాను.సాగర్ హిల్ కాలనీ వద్ద నా బోలారో వాహనం అపారు.చెక్ చేశారు.ఒరిజినల్ కాగితాలు చూపించమన్నారు. చూపించాను.అన్నీ కరెక్టు గానే వున్నాయి.రూ.600 లు ఇవ్వమన్నారు. అన్నికరెక్టు గానే ఉన్నాయి ఎందుకు ఇవ్వాలి అని అడిగాను. రెండు గంటలసేపు అపారు. బలవతంగా అక్రమంగా రూ.600 వసూలు చేసి పంపించారు.

పల్సర్ బైక్ చోరీ

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

సీసీ కెమెరాలు ఉన్నాయని ధీమాతో ఆరు బయట విలువైన ద్విచక్ర వాహనాలను పార్కు చేసి నిద్రిస్తున్నారా అయితే ముప్పులోపడ్డట్టే.. నార్కట్ పల్లి మండలంలో ఇప్పటికే గత ఆరు నెలల కాలంలో పదికి పైగా విలువైన ద్విచక్ర వాహనాలను ఆరుబయట పార్కింగ్ చేసి ఉన్నటువంటి బైకులను తెల్లావారు జామున నాలుగు గంటల 30 నిమిషాలకు ఇద్దరు లేదా ముగ్గురు యువకులు పక్కా ప్రణాళికతో వీపున బ్యాగు తగిలించుకొని ఏదో కార్పొరేట్ కంపెనీలో పని చేస్తున్నట్లుగా వేషధారణ వేసుకుని ద్విచక్ర వాహన లను చాకచక్యంగా హ్యాండిల్ తాళం కాలుతో తన్ని పగలగొట్టడం సునాయసంగా వాహనాన్ని ఎత్తుకెళ్లడం



సర్వసాధారణంగా మారింది. మంగళవారం తెల్లవారుజామున దసరా పండుగ బిజీలో ఉండి రాత్రి గాఢ నిద్రలో ఉన్న సమయంలోనార్కట్ పల్లి పట్టణంలోని నల్లగొండ చౌరస్తా లో ఉన్న శ్రీ ధనలక్ష్మి పెంట్స్ గల్లీలో రాత్రి 4:30 నిముషాలకు పల్సర్ 150 టీఎస్ 08 హెచ్. ఎల్ 6775 అను ద్విచక్ర వాహనమును దొంగలించారు . సీసీ కెమెరాలు ఉన్నాయని తెలిసి కూడా కెమెరాల వైపు చూస్తూ చాకచక్యంగా కేవలం పది నిమిషాల్లోనే వాహనాన్ని దొంగలించినట్లు సీసీ కెమెరా లో రికార్డు అయింది. ఉదయాన్నే లేచి బయటక్కు వెళ్లడం కోసం ద్విచక్ర వాహనం కనబడడం లేదని సీసీకెమెరాలు పరిశీలించగా దొంగతనం జరిగినట్టుగా గుర్తించారు. గతంలో రాయల్ ఎన్ఫీల్డ్, నూతన సాంకేతికంతో ఉన్న పల్సర్ వాహనాలను దొంగలించడం ఆనవయి తి గా మారింది. ఇప్పటికీ స్థానిక పోలీస్ స్టేషన్లో పదుల సంఖ్యలో వాహనాలు దొంగతనం జరిగినట్లు కేసు లు నమోదు కావడం స్థానికులకు ఆందోళన కలిగిస్తుంది.

నేడు చర్చా వేదిక

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, గమనం, గమ్యం అనే విషయంపై నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు చర్చ వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమానికి మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయం లోని మీటింగ్ హాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్, ఇతర పార్టీల నుండి యాభై కుటుంబాలు మంగళవారం నకిరెకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువలు కప్పి బిఆర్ ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో టేకుల మల్ల రెడ్డి, టెకుల రాజిరెడ్డి,ఏనుగు అనిల్ రెడ్డి, పైళ్ల రఘువీర రెడ్డి,సామకురి శంకరయ్య,గోలి యాదయ్య, ఏనుగు తేజ వర్ధన్ రెడ్డి,పైళ్ళ వాసుదేవ రెడ్డి,మధుసూధన్ రెడ్డి, సుక్కంటి శ్రీకాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి మల్లారెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాడి మనోజ్ కుమార్ ఏనుగు మహేందర్ రెడ్డి, ఏనుగు పెంటారెడ్డి, కందాటి వెంకటరెడ్డి, లగ్గోని శ్రీను చేపూరి నిఖిల్ నిమ్మగడ్డ అజయ్ రెడ్డి మనోజ్ రెడ్డి సుర్కంటి ప్రదీప్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, మల్లారెడ్డి, రమణారెడ్డి, గిరి మారయ్య, కులను మధుసూదన్ రెడ్డి పెద్దింటి భూపాల్ రెడ్డి ఏనుగు భూపాల్ రెడ్డి, వడ్డేపల్లి అంజయ్య కంచుకోముల యాదయ్య గోలి మారయ్య చామకూర శంకరయ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం ఉప సర్పంచ్ మంకాల మచ్చేందర్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ బొంతల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వెంబావి కాంగ్రెస్ నేతలు

చిట్యాల మండలం వెంబాయి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ పంగరెక్క జగదీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉయ్యాల సత్తయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో మంగళ వారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే నార్కట్పల్లిలోని తన నివాసంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి వారి వెంట ఉన్నారు.



నివాళులర్పించిన ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ -పెదవూర

పెద్దవూర మండల కేంద్రంలోని గుత్తా రాంరెడ్డి అనారోగ్యం కారణంగా మరణించడంతో మంగళవారం నాగార్జున సాగర్ ఎంఎల్ ఏనోముల భగత్ కుమార్ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి వారకుటుంబ సభ్యులను ఓదార్పు నిచ్చారు.నివాళులర్పించిన వారిలో స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, కర్నాటి వెంకటరెడ్డి, నియోజవర్గ మైనార్టీ అధ్యక్షుడు అబ్బాస్, నడ్డి సత్యం, కర్నాటి వినోద్ రెడ్డి, కర్నాటి శ్రీకాంత్ రెడ్డి, కర్నాటి జాన్ రెడ్డి, షరీఫ్, ఊర సైదులు,కోట వెంకటయ్య, రావుల ఎల్లయ్య, రమేష్ గౌడ్, కోట సతీష్ ఉన్నారు.

నివాళులఅర్పించిన పాండురంగారెడ్డి దంపతులు

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంతిరుమగిరి సాగర్ మండలం బుసిరెడ్డి నరసింహారెడ్డి అనారోగ్యం తో మంగళవారం మృతి చెందారు. ఆయన పార్థీవ దేహాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి దంపతులు బాధిత వాకుటుంబాన్ని పరామర్శించారు.నివాళులర్పించిన వారిలో తిరుమలగిరి మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ తిరుమలనాథ గుడి చైర్మెన్ బుర్రి రామిరెడ్డి, బుసిరెడ్డి మట్టారెడ్డి, వెంకటరెడ్డి,మన్మథరెడ్డి,అబ్దుల్ కరీం ఉన్నారు.

ఘనంగా మరియమ్మ తల్లి వేడుకలు

నవతెలంగాణ- డిండి



దసరా పర్వదిన సందర్భంగా డిండి మండలం రాస్యతండ గ్రామంలో తమ ఆరాధ్య దైవమైన మరియమ్మ తల్లి, సేవలాల్ పూజా కార్యక్రమం సోమవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మరియమ్మ దేవాలయంలో వెలసిన మరియమ్మ తల్లికి పంచామృతం స్నానం, నూతన వస్త్రాలంకరణ చేసి అమ్మవారికి ధూప, దీప, పూలమాల అలంకరణలతో ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన పదార్థాలను వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కాట్రావత్ రాజునాయక్, ఆలయ పూజారి కాట్రావత్ శ్రీనునాయక్, కాట్రావత్ బోడియానాయక్, కాట్రావత్ లోక్యనాయక్, శక్రు కాట్రావత్ శీను, కాట్రావత్ చత్రు, కాట్రావత్ ధూల్య, కాట్రావత్ లస్కర్, కాట్రావత్ బాలు, కాట్రావత్ లీమ్యా, కాట్రావత్ హన్య కాట్రావత్ బాసు, కాట్రావత్ మధ్య కాట్రావత్ సేవియా, కాట్రావత్ సోముల, కాట్రావత్ గంగు, కాట్రావత్ వెంకటరాం, రవి, రాజు, కృష్ణ, కిషన్, విజయ్, లోకేష్, చందు, మోహన్, రమేష్, మురళి, జవహర్ లాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ధనుష్ నాయక్ ఎంపిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఈనెల 29 నుండి నవంబర్ 9 వరకు గోవాలో జరుగు 37వ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు నాగార్జునసాగర్ పట్టణానికి చెందిన రమావత్ ధనుష్ నాయక్ ఎంపిక అయినట్టు నెట్ బాల్ కోచ్ నల్గొండ జిల్లా నెట్ బాల్ కమిటీ జనరల్ సెక్రటరీ కిరణ్ కుమార్ తెలిపారు.జాతీయస్థాయిలో ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ 6 గ్యారెంటీ హామీ పథకాలు అమలు

నవతెలంగాణ -డిండి



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ హామీ పథకాలు అమలు చేస్తుందని డిండి మండలం లోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల నాయకులు మూడావత్ మల్లేష్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... మహాలక్ష్మి పథకం ద్వారా కుటుంబంలో మహిళకు నెలకు 2500 రూపాయల నగదు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, రైతు భరోసా పథకం ఎకరాకు 15 వేల రూపాయల పెట్టుబడి ఆర్థిక సహాయం, వరి పంటకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ కూలీలకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇస్తామన్నారు. గృహ జ్యోతి పథకం గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇంటి పథకం, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, యువ వికాస పథకం ద్వారా విద్యార్థులకు ఐదు లక్షలతో విద్య భరోసా కార్డు, చేయూత పెన్షన్,, ఆసరా పెన్షన్ 4000 రూపాయలకు పెంచి ప్రజలకు ఇస్తామని తెలిపారు.

ఘనంగా దసరా పండుగ

నవతెలంగాణ-మిర్యాలగూడ

దసరా పండుగ వేడుకలు మిర్యాలగూడ డివిజన్లో ఘనంగా నిర్వహించుకున్నారు. డివిజన్లోని అన్ని గ్రామాలలో,వాడలలో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించి సోమవారం దసరా పండుగ వేడుకలు జరుపుకున్నారు నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా వాడల్లో గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గ మాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. సాయంత్రం పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు రామచంద్రగూడెంలోని కనకదుర్గ దేవాలయం హౌసింగ్ బోర్డ్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జమ్మి పూజ కార్యక్రమానికి పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎన్ఎస్పి క్యాంపులో 9 తలకాయల నరకాసుని దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కనకదుర్గ దేవాలయం వద్ద ఎన్ఎస్పీ క్యాంపులో నిర్వహించిన జమ్మి పూజలో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మాజీ మున్సిపల్మ చైర్మన్ డబ్బికార్ మల్లేష్, సీపీఎం నాయకులు మంగా రెడ్డి, కోటి రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ఉత్సవ సమితి సభ్యులు రేపాల పురుషోత్తం రెడ్డి, రతన్ సింగ్ నాయక్, వెంకట్ రెడ్డి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నకిరేకల్ : పట్టణంలో విజయదశమి సందర్భంగా ఆయా దేవాలయాలలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్ వేడుకల్లో పాల్గొని షమీ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ ధర్మ స్థాపనకు నిదర్శనంగా, విజయాలను అందించే విజయ దశమిగా దసరా పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాత ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : విజయదశమి వేడుకలను సోమవారం రాత్రి కొండమల్లేపల్లి, పీఏ పల్లి మండలాల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రజలు నూతన వస్త్రాలను ధరించి ఆయా గ్రామాలలో ఊరి చివరన ఉన్న జమ్మి చెట్టు వద్దకు భజన చప్పులతో ప్రజలంతా తరలి వెళ్లి శమీ శమీయతే పాపం శమే శత్రు వినాశనం అర్జునశ్య ధనుర్దారి రామస్య ప్రియదర్శనం అంటూ శ్లోకం చదువుతూ తమ కోరిన కోరికలు నెరవేరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి ఆకుతో ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అర్చకులు, అధికారులు, మహిళలు ప్రజలు చిన్నారులు పాల్గొన్నారు.

చండూరు : చండూరు,గట్టుపల్ మండలంలో దసరా ఉత్సవాలను


నకిరేకల్

ఘనంగా నిర్వహించారు. దుర్గమ్మ దేవాలయం వద్ద జమ్మి చెట్టు పూజించి , అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు అలైబాలై తీసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అమ్మవారి నవరాత్రులు ముగించుకొని మంగళవారం దుర్గమ్మ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ తో


చండూరు

కల వెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, చిలుకూరు రాధిక శ్రీనివాస్, గుంటి వెంకటేశం,అన్నపర్తి శేఖర్, కొండ్రెడ్డి యాదయ్య, మ%శీ%చుకొండా కీర్తి సంజయ్,వివిధ పార్టీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఆధ్యాత్మికతతో ప్రశాంతత.

కేతెపల్లి : ఆధ్యాత్మికతతో ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి మండలం కొత్తపేట గ్రామంలో సోమవారం శ్రీ కనక దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ జానకి రాములు నూతన వాహనాన్ని ఎమ్మెల్యే చిరుమర్తి


కొండమల్లేపల్లి

ప్రారంబించారు.ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కనకదుర్గ దేవి ఆశీర్వాదంతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి ఉపసర్పంచ్ తండు రాములు గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ సైదులు బీఆర్ఎస్ నాయకులు ఊర యాదగిరి మునగ లింగమూర్తి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో దసరా పండుగ వేడుకలను


కేతెపల్లి

సోమవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు జమ్మి చెట్టు వద ప్రత్యేక పూజలు నిర్వహించారు. టపాకాయలు పేల్చారు ఆనందోత్సవాలతో ఒకరి కి ఒకరు శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు , పలువురు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో కనకదుర్గ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన కనకదుర్గ విగ్రహం దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నవరాత్రులు పూర్తిచేసుకుని కనకదుర్గ అమ్మ వారు భారీ ఊరేగింపుతో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శాగంరెడ్డి కృష్ణారెడ్డి, శంభిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిన్నవెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకట్‌రెడ్డి, పాపిరెడ్డి, నర్సింహారెడ్డి, వీరా రెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజిరెడ్డి, కోటిరెడ్డి, సీతా రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో మంగళవారం ప్రింట్ మీడియా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా పిల్లలమర్రి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కీ త రామనాథం, గౌరవ అధ్యక్షుడిగా కోలా నాగేశ్వరరావు, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు వర్కింగ్ ప్రెసిడెంట్ గడి శేషంరాజు, ఉపాధ్యక్షుడిగా బసవోజు శ్రీనివాసచారి, బీఆర్‌పీ.గౌడ్, కోశాధికారిగా దేవరం రామిరెడ్డి, కార్యదర్శులుగా కోమర రాజు అంజయ్య సీహెచ్.రమేశ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా దేవరంవెంకటరెడ్డి, ఇందిరాల రామకృష్ణ, గౌరవ సలహాదారుగా నూకల నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.





ఆశీర్వాద సభను జయప్రదం చేయండి



- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

పెద్దఎత్తున ప్రజలు ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 30వ జరిగే అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమపథకాలు ప్రతి ఒక్క ఓటరుకు తెలియజేసి ముఖ్యంగా పట్టణ అన్ని వార్డుల్లోని ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఓటర్లతో చర్చించి మళ్ళీ కోదాడ గడ్డపై అత్యధిక మెజారిటీతో గులాబీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలన్నారు. ఈనెల 29న పట్టణంలో నిర్వహించే ప్రజాశీర్వదసభకుఅధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యకర్తలు పార్టీని కాపాడితే పార్టీ కార్యకర్తలను కాపాడు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, వార్డు అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మక్త కొత్తగూడెం గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

- పలువురికి గాయాలు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలపరిధిలోని మక్త కొత్తగూడెం గ్రామంలో ఇరువురి మధ్య సంభాషణలు గ్రామంలో రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణలకు దారి తీసిన సంఘటన దసరా పండుగ సందర్భంగా సోమవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో దసరా పండుగ సందర్భంగా కొల్లా అంజయ్య అదే గ్రామానికి చెందిన ఉపేందర్‌ను బాగున్నారా అంటూ దసరా శుభాకాంక్షలు తెలపడంతో ఉపేందర్ అంజయ్య మధ్య స్వల్ప వివాదం ఏర్పడ్డది. చుట్టుపక్కల వారు ఇరువురికి సర్ది చెప్పి పంపించగా ఉపేందర్ అదే గ్రామంలో మరో వర్గంను ఉసిగొల్పడంతో ఏర్పుల అంజయ్య, ఏర్పుల గంగయ్య, ఏర్పుల సైదులు, ఏర్పుల వెంకన్న, ఏర్పుల చౌడయ్యలు మరో వర్గం అయిన కాసాని నాగయ్య, వంగాల అంజయ్య కొప్పు మధు, వంగాల రామ్మూర్తిలపై పాతకక్షలు మనస్సులో పెట్టుకుని వారి యొక్క అనుచరులతో కలిసి ఒకరిపై మరొకరు దాడి చేసుకోగా పలువురికి తలకు, చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇరువర్గాలు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోగా ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. అధికార పార్టీకి చెందిన ఇరువర్గాల మధ్య కొంత కాలంగా నెలకొన్న పాతకక్షలు ఒక్కసారిగా బయట పడి ఘర్షణకు దారి తీసినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది



నవతెలంగాణ-హుజూర్‌నగర్

మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో ఆంజనేయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు పూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఏడు మండలాల పరిధిలో గత 70 సంవత్సరాలలో జరగని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నాలుగేండ్ల నుండి జరిగాయని నియోజకవర్గంలో ప్రజలను ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉందన్నారు. తొమ్మిదేండ్లుగా నిరాటంకంగా సాగర్ ఆయకట్టు పరిధిలోని ఎడమ కాల్వకు నీళ్లు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో పది సార్లు పర్యటించి ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారం చేశానన్నారు .సీసీరోడ్లు, అంతర్గత రోడ్లు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్లే రహదారులు నూతన లిఫ్టులు సాగునీటి పథకాలు పూర్తి చేశామన్నారు ఏర్పాటు చేశామన్నారు. తాను గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చానని తెలిపారు. దిగజారుడు రాజకీయాలు చేయడం తనకు చేతకాదని, అటువంటి వాళ్లను ప్రజలు నమ్మితే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని వేపలసింగారం గ్రామానికి చెందిన గ్రామ ఎంపీటీసీ, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి మంగళవారం తన అనుచరులతో కాంగ్రెస్‌లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తాను హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి 50 వేల మెజార్టీతో గెలవబోతున్నట్టు తెలిపారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో వేపలసింగారం గ్రామ నాయకులతో అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, కాంగ్రెస్‌నాయకులు శివారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగానిశ్రీనివాస్‌గౌడ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌ముఖ్‌దేశ్‌ముఖ్, మాజీ సర్పంచ్ జయరాజు, కౌన్సిలర్లు సంపత్‌రెడ్డి, విజయ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘ సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఊటుకూరు జానకి రాములు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం నవంబర్ 7న హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాపాదయాత్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే మహాసభకు మాదిగల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్‌చార్జి ములకలపల్లి రవిమాదిగ, టెక్నికల్ అసిస్టెంట్ జిల్లా కోశాధికారి పొట్ట పెంజర రాంబాబుమాదిగ, ఎంఈఎఫ్ నూతనకల్ మండల అధ్యక్షులు పొట్టపెంజర వీరాంజనేయులు, ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు మేడి కృష్ణమాదిగ, పొట్ట పెంజరవెంకన్నమాదిగ, పిడమర్తి ప్రసాద్‌మాదిగ, పిడిమర్తి రాములు, పిడమర్తి వెంకన్నమాదిగ, పొట్టపెంజర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కొమరబండలో ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి రూ.21,500 ఆర్థికసాయంగా బాల్యమిత్రులు మంగళవారం అందజేసి మానవత్వం చాటుకున్నారు. వారు కొమరబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు. తమ తోటి స్నేహితుడు షేక్ మజీద్ అకాల మరణం వల్ల, నిరుపేదైన ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు వారు ముందుకు వచ్చారు. తమకు తోచినంత పోగుచేసి మజీద్ పిల్లల చదువుల ఖర్చుల కోసం భార్యకు 21,500 రూపాయల నగదును ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, మామిడి రామారావు, దాసరి జయసూర్య, బత్తులలింగరాజు, పసుపులేటి అంజిబాబు, కాలతిరిపి కృష్ణ, దేవపంగు ధనమూర్తి, గూడూరు చేన్నారాయుడు, షేక్‌జానీ, సంపేట ఉపేందర్, చక్రవర్తి, రస్ హుస్సేన్, కిరణ్, కందుల లక్ష్మయ్య మద్దెల వెంకన్న, లతీఫ్, ఆతుకూరి నాగలక్ష్మి, మాధురీ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన కేఎల్ఎన్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జాతీయ కౌండిన్యగౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ మున్సిపల్ కౌన్సిలర్ల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్‌గౌడ్, ఎంపీ ఉత్తమకుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని వివిధ సంఘాల ముఖ్య అనుచరులు కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తంకుమార్‌రెడ్డి మాట్లాడుతు కేఎల్ఎన్ ప్రసాద్ మాకు చిరకాల స్నేహితుడని, ఆయన రాకతో కోదాడ, హుజూర్‌నగర్‌లో పార్టీకి బలం పెరుగు తుందన్నారు. రాబోయే రోజులలో కేఎల్ఎన్‌కు మంచి సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం నుండి ఉత్తమ్ పద్మావతి పోటీ చేస్తుందని, 50వేల మెజారిటీతో గెలుస్తుందన్నారు.. ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డికి కేఎల్ఎన్ నీరా కల్లు రుచి చూపించారు. అనంతరం ఉత్తమ్ దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వంగవీటి రామారావు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, ఒంటిపులి వెంకటేష్, బషీర్, పార్టీలో చేరిన వారు పాలారం సర్పంచ్ బెల్లంకొండ కిరణ్, అనంతగిరి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మొక్క రమేష్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు బెల్లంకొండ సతీష్, మాజీ ప్రధాన కార్యదర్శి పోలంపల్లి వీరేందర్‌గౌడ్, మాజీ కార్యదర్శి సోమగాని బాలగౌడ్, 30వ వార్డు మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలేబోయిన శ్రీనివాస్, కాపుగల్లు గౌడ సొసైటీ అధ్యక్షులు కాసాని వీరబాబు, గణపవరం సొసైటీ అధ్యక్షులు కారింగుల వీరయ్య, స్థానిక 12వ బ్లాక్ మహిళా ప్రతినిధులు బొడ్డుపల్లి సుమలత, చెరుకుపల్లి శోభ, రజక సంఘం ప్రతినిధులు భూమా శ్రీనివాస్, ఉల్లెందులసతీష్, వీరయ్య, కేఎల్ఎన్ యువసేన ప్రతినిధులు కె.శ్రావణ్‌కుమార్, షేక్‌జానీ, రంగా, శివ, గోపి, రవి, తొగరాయి, కాపుగల్లు, లక్ష్మీపురం, సాలార్జంగ్ పేట, ఆకుపాముల, రామసముద్రం, పాలవరం, గుడిబండ, ఖానాపురం, నియోజకవర్గ కౌండిన్య గౌడ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 9న మండలపరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి చెరువులో దిగేందుకు బతుకమ్మ ఘాట్ మెట్లు ఏర్పరిచేందుకు శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. దీంతో బతుకమ్మ ఘాట్ కోసం రూ.4.30లక్షలతో బతుకమ్మఘాట్‌ను నిర్మించినట్టు తెలిపారు. దీంతో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. ఈ మేరకు పోలీసులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక ఈ చర్యకు పాల్పడ్డారని తెలిపారు.



రామాలయ నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలో నూతన రామాలయ నిర్మాణానికి బీజేపీ సూర్యాపేటఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు రూ.3 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండి, నూతన దేవాలయ నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు భిక్షంరెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజశేఖర్‌రావు, ఆరె ప్రభాకర్, వెన్న రమణయ్య, వెన్న లింగయ్య, చిలివేరు శ్రీను, బంటు వేణు, వెంకటేశం, గిరి, గోపాల్, లింగయ్య మధు, శ్రీను, వినోదు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

కార్మికుల సమస్యలపై సీఐటీయూ నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమా వేశంలో ఆయన పాల్గొని జెండా ఆవిష్కరించి మాట్లాడారు. రెండవ పీఆర్సీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఐఆర్, ఫిట్మెంట్ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్ల కార్యదర్శి శ్రీను, సహాయకార్యదర్శి శ్రీను, కోశాధికారి నాగరాజు, కొంపాటి శ్రీను, రామతులసి, పద్మ, ఉష, పద్మ గోశమ్మ, సైదమ్మ సునీల్, సైదమ్మ, నరసయ్య, రఘురాం, వెంకన్న, రమణ, గోదావరి, శ్రీలక్ష్మి, భద్రమ్మ, యశోద, విజయలక్ష్మి, రోజా వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.



అసత్య ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీఎస్పీ నాయకులపై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నకిరేకంటి వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు భీమపంగు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీఎస్పీ అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్‌కు పెరుగుతున్న ఆదరణ జీర్ణించుకోలేక, పార్టీలోలో చేరుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను జీర్ణించుకోలేక బట్ట కాల్చి మీద వేసే విధంగా అధికార పార్టీ వాళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దాసరి శ్రీను, స్టాలిన్, సీనియర్ నాయకులు రణపంగ శ్రవణ్, పూలే, ఒగ్గు వెంకన్న, రాజేష్, రణపంగ, మండల ప్రధానకార్యదర్శి కొండమీది బుచ్చి బాబు, మచ్చ నరేష్, మురళి, వెంకటేష్, వినయ్, శాంసన్, తరుణ్, గుడిపూరి దుర్గాప్రసాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో దసరా వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దసరా పండుగ పురస్కరించుకొని ప్రజలు తమ ఇళ్ళ ముందు మావిడాకుతోరనాలతో అలంకరించుకొని కొత్త దుస్తులు ధరించి ఆ గ్రామాల్లో ఉన్న దుర్గామాతకు ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం జమ్మి పూజ కోసం తిరుమలగిరి క్రాస్



ఆత్మకూర్ఎస్‌లో..



తిరుమలగిరిలో..

రోడ్ పాతబస్తీలోని దుర్గామాత దేవత వద్ద జమ్మి వృక్షానికి ప్రజలు వివిధ పార్టీ నాయకులు ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాలలో పూజ కార్యక్రమం నిర్వహించడం ప్రజలు జమ్మి ఆకులు తీసుకుని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరి పాతబస్తీలో ప్రజలు పాలపిట్టని చూడడానికి వందలాదిగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సెల్ సభ్యులు కందుకూరు లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, మహేశ్వరం సందీప్‌నేత, అనగందుల మల్లేష్, కందుకూరి బాబు, కందుకూరి రమేష్, అడ్డబొట్టు చారి, వార్డు కౌన్సిలర్లు ఉన్నారు. అలాగే తెలంగాణ చౌరస్తాలో జరిగిన దసరా జమ్మి వేడుకల్లో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మైనార్టీ అధ్యక్షులు ఎండి హాఫిజ్, వ్యాపారులు పసుపర్తి సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు దుంపల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. తొండ గ్రామంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు నిర్వహించారు. అలాగే జలాల్పురం, వెలిశాల, మామిడాల, గుండెపురి తదితర గ్రామాల్లో దసరా వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తిరుమలగిరి ఎస్ ఐ ప్రసాద్ గట్టి పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు.

ఆత్మకూర్ఎస్ :విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని దాదాపు మెజారిటీ గ్రామాల్లో దసరా ఉత్సవాలను సోమవారం నిర్వహించారు. మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించారు. పలు గ్రామాల్లో దసరా వేడుకలలో జమ్మి చెట్టు పూజతో పాటు దసరా యాటను బలి పూజ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. మండలంలోని నెమ్మికల్ దండమైసమ్మ ఆలయంలోనూ ఆత్మకూర్ఎస్ శ్రీ గోదా చెన్నకేశవ ఆలయంలోనూ ఏపూర్ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలోని రామాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలకు జడ్పీ వైస్ చైర్మన్ గోపగానీ వెంకట నారాయణగౌడ్ ,ఎంపీపీ మర్ల స్వర్ణలత , పీఏసీఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ వీరారెడ్డి, ముద్దం శేషమ్మ, సానబోయిన రజితసుధాకర్ లు శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గాభవాని చీర వేలం
రూ.84 వేలకు కైవసం చేసుకున్న సావిత్రమ్మ



తిరుమలగిరిలో..



పెన్‌పహాడ్‌లో...

పెన్‌పహాడ్: మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మంగళవారం అమ్మవారి చీరను సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేలం వేశారు. కాగా అదే గ్రామానికి చెందిన చెరుకుపల్లి సావిత్రమ్మ అమ్మవారి చీర వేలంలో రూ.84 వేలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి సావిత్రమ్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మెన్ మల్లేపల్లి కరుణాకర్, చెరుకుపల్లి నాగేశ్వరరావు, వీరభద్రం, రామయ్య, ఆర్తి కేశవులు, చెరుకుపల్లి నాగార్జున, నవీన్ ,నరేష్, ధనలక్ష్మి, పద్మ, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలిండియా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-చిలుకూరు

నెమ్మాది గురవయ్య మెమోరియల్ వారి ఆధ్వర్యంలో ఆలిండియా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు బుధవారం ప్రారంభిస్తున్నట్టు నిర్వాహకులుమంగళవారం తెలిపారు. మండలంలో బేతవోలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 70 వేల రూపాయలు, మూడవ బహుమతి 50వేల రూపాయలు, నాల్గో బహుమతి రూ. 40వేలు, ఐదవ బహుమతి 30 వేల రూపాయలు, ఆరో బహుమతి రూ. 25వేలు, ఏడో బహుమతి రూ. 20వేలు, 8వ బహుమతి రూ. 15వేల బహుమతులతో ప్రారంభిస్తున్నామని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
బుధవారం | అక్టోబర్ 25, 2023 | www.navatelangana.com

గడపగడపకు 6 గ్యారంటీల ప్రచారం



నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విడుదల చేసిన మేనిఫెస్టో 6 గ్యారంటీలను మంగళవారం బొమ్మలరామారం మండలం మేడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుర్వి బిక్షపతి గౌడ్, రాగిరు బిక్షపతి, మోటే రమేష్, నల్లూరి యాదగిరి, గంగాదేవి హనుమంతు, మోటే వెంకటేశం, ఊట్ల బాల నరసింహ, గుడిసె పాండు, మండల్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముడుగుల కుమార్, ముడుగుల సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉప్పలయ్య మృతి పార్టీకి తీరని లోటు

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ముక్తాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ తాపీ మేస్త్రి బీఆర్ఎస్ కార్యకర్త ఒంటెద్దు ఉప్పలయ్య సోమవారం రాత్రి హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. మంగళవారం ఉప్పలయ్య మృతదేహానికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నివాళులు అర్పించి అతని కుటుంబానికి సంతాపం తెలిపారు. ఉప్పలయ్య మృతి పార్టీకి తీరనిలోటన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపీపీ మాడుగుల ప్రభాకరరెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మున్సిపల్ చైర్ పర్సన్, చిట్టిపోలు విజయలక్ష్మి వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి యాదవ్, కౌన్సిలర్లుకొంగరికృష్ణ, గుండు మధు, సమాల మల్లారెడ్డి కుడికాల, అఖిలబలారం,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి

- కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్



రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను విస్మరించిందని, యువతకు నిరుద్యోగ భృతి, ఇల్లులేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, దళితులకు 3ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇలాంటి హామీలను తుంగలోతొక్కి మరోమారు కల్లబొల్లి కబుర్లతో కాలం వెళ్లదీస్తూ వచ్చే ఎన్నికల్లో గెలవాలని కొత్త హామీలతో ప్రజల్లోకి వస్తున్నారని, వారిని ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. మంగళవారం సంగెం, వర్కట్ పల్లి,గోకారం, జాలుకాల్వ గ్రామాలలో ఆయన ఇంటింటా ప్రచారంలో భాగంగా పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ హామీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అధిష్టానం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో గ్రామాలలోని ప్రజలకు వివరించదానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. సంగెంలో బిఆరెస్, బిజెపి నుండి సుమారుగా 50 మంది కార్యకర్తలు అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుంభం శ్రీరామ్ రెడ్డి, ఎంపిపి నూతి రమేష్,వాకిటి అనంతరెడ్డి,పాశం సత్తి రెడ్డి,బద్దం సంజీవ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, బెలిద నాగేశ్వర్, గరిసే రవి, తీగల కిష్టయ్య, పలుసం సతీష్, వెంకటేశం,కంకల కిష్టయ్య,కాసుల వెంకన్న,వెంకటేశం,నరేందర్ రెడ్డి,గుండు దానయ్య, పోలేపాక జానకి రాములు, పల్లెర్ల సుధాకర్ పాల్గొన్నారు.

వైభవంగా దసరా వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్





ఆలేరుటౌన్

విజయదశమి పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాలుగు గంటల నుంచి నిద్ర లేచి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మద్యం, మాంసం కోసం ప్రజలు బారులు తీరారు. భువనగిరి నియోజకవర్గం లో భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి వివిధ దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గం ప్రజలను కలుస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామ సర్పంచుల గ్రామ పెద్దలు పూజ నిర్వహించి, జమ్మి ఆకుపంచుతూ శుభాకాంక్షలు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్, కల్లూరి మల్లేశం దసరా సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బసవపురం గ్రామంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, హన్మపురం లో వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, నాగిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, నమాత్ పెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, నందనం గ్రామంలో కడమంచి ప్రభాకర్, చందుపట్ల గ్రామంలో సర్పంచ్ చిన్నం పాండు మాజీ చైర్మన్ బలుగూరు మధుసూదన్ రెడ్డి, గంగసాని పల్లి గ్రామంలో రాంపల్లి నగేష్ గౌడ్, పెంచికలపాడు గ్రామంలో సిల్వర్ పుష్ప ఎల్లయ్య, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, తుక్కపురం గ్రామంలో నోముల పద్మ మహేందర్ రెడ్డి, బండసోమరంలో నానం పద్మకృష్ణ గౌడ్, గౌస్ నగర్ లో ఈరుల పుష్ప, వీరవెల్లి గ్రామంలో తంగేడి పల్లి కల్పన, చీమల కొండూరు గ్రామంలో జీలుగు కవితా సతీష్ పవన్, చిన్నం శ్రీనివాస్, మంగ ప్రవీణ్, జమ్మాపురంలో అమృతయ్య, బోల్లెపల్లి గ్రామంలో బుచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోడేపు శ్రీనివాస్ గౌడ్, గుండెబోయిన సురేష్ యాదవ్, సబర్ కార్ వెంకటేష్, ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ :ఆలేరు పట్టణం బహదూర్ పేట, సాయి గూడెం, మండలంలోని కులను పాక, రాఘవాపురం ,పటేల్ గూడెం, శ్రీనివాసపురం, కందిగడ్డ, తూర్పు గూడెం, గోలనుకొండ , గుండ్ల గూడెం, మందనపల్లె, కొల్లూరు గ్రామాలలో దసరా పండగ, విజయదశమి వేడుకలు ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలేరు పట్టణం లోని మరియు మండలంలోని కోలనుపాక తో పలు పాటు, గ్రామాలలో దుర్గామాతని నెలకొల్పి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మంగళవారం విజయదశమి వేడుకలలో జమ్మి చెట్టు కు పూజలు నిర్వహించి, ఒకరిని ఒకరు జమ్మి పెట్టుకొని అలాయి బలాయి తీసుకున్నారు. పటాసులు పేల్చారు. శ్రీ కనకదుర్గ ఆలయంలో దుర్గామాతను ప్రజలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు రోజు ఒక తిరుగా వాడవాడలా మహిళలు ఇలా ముందు అందంగా ముగ్గులు వేసి తీర్చిదిద్దారు. పండగ సందర్భంగా పాలు రకాల పిండివంటలు మహిళలు ఇళ్లలో చేయడం జరిగింది. పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయం ముందు, పోచమ్మ వాడ, రంగనాయకుల వీధి, కుర్మా సంఘం, సంతోష్ మాత ఆలయం ముందు, బీసీ కాలనీ, సిల్క్ నగర్, శివాలయం, మార్కండేయ ఆలయం, సాయి గూడెం రామాలయం వద్ద, బహుదూర్ పేట, మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు దసరా వేడుకలలో పాల్గొన్నారు. రంగనాయక ఆలయంలో గోదాదేవి లక్ష్మీదేవి సాహిత రంగనాయక లను నుండి పురపాలక సంఘం పాత కార్యాలయం వరకు ఊరేగింపుగా డప్పు చప్పులతో భక్తులు ప్రదర్శన నిర్వహించారు. ఆలేరు మున్నూరు కాపు సంఘం కార్యాలయం వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పోరెడ్డి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు సాయి గూడెం లో ప్రజల సమక్షంలో అయుధ పూజ జరిగింది. కార్యక్రమంలో సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భువనగిరి :యాదాద్రి భువనగిరి జిల్లాలో దసరా ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఆయా దేవాలయాల వద్ద జమ్మి చెట్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు పట్టణంలోని హనుమాన్వాడ బ్రహ్మంగారి గుడి వద్ద సాయిబాబా గుడి వద్ద రావణాసురుని కాల్చారు. వాడలో ప్రత్యేకమైన విద్యుత్ అలంకరణతో పాటు సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు. యువకులు అలాగే బలాయి తీసుకొని దసరా శుభాకాంక్షలు ఒకరిని ఒకరు చెప్పుకున్నారు. పోలీసులు అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు ప్రత్యేకమైన పెట్రోలింగ్ బృందాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

రెవెన్యూ డివిజన్ సాధనకు నేడు సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 29వ తేదీన ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటుచేయనున్న కేసీఆర్ ఎన్నికల బహిరంగ సభ నేపథ్యంలో.. రెవిన్యూ డివిజన్ ఏర్పాటు ప్రకటన వచ్చే విధంగా ఆలేరు మండల కేంద్రంలో బుధవారం షాదీ ఖానా వైఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కొరకు చేపట్టాల్సిన కార్యాచరణ గురించి సమావేశం నిర్వహించనున్నట్లు రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరు వీరేశం, కో కన్వీనర్ మొరిగాడి చంద్రశేఖర్ తెలిపారు.



ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం, మండలంలోని పలు గ్రామాలలో తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో పూజలు అందుకున్న దుర్గామాత అమ్మవారి శోభాయాత్రను మంగళవారం దుర్గామాత మాలదారులు, భక్తులు మేళ తాళాలు, డబ్బు చప్పుల మధ్య నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు దుర్గామాత మాల ధారణ చేసి భక్తులు దీక్ష చేపట్టారు. ఎరుపు రంగు దుస్తులు ధరించారు. కొలనుపాక గ్రామంలోన బస్టాండ్ దగ్గర శ్రీ దుర్గా మాత శోభయాత్ర ఒకే రకమైన పసుపు రంగు వస్త్రాలు ధరించి ఊరేగింపు, ప్రదర్శన నిర్వహించారు.



9న అమరవీరుల సంస్మరణసభ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

సీపీఐ(ఎంఎల్)ఎన్‌డిఆర్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 9న ఆలేరు పట్టణంలో జరిగే అమరవీరుల సంస్మరణసభను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మంగళవారం బస్ స్టాండ్ వద్ద ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పంగ రవి ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పంగ. అంజయ్య, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు పంగ వరలక్ష్మి, ఏఐకేఎంఎస్, జిల్లా నాయకులు వస్పరి బాలమల్లేష్, కొత్తపేట. చంద్రయ్య, పివైఎల్ జిల్లా నాయకులు పంగ నాగరాజు, పీడీఎస్‌యు జిల్లా నాయకులు బూడిద శ్రావణ్, పార్టీ సభ్యులు అంజయ్య, సాయిలు, రామనర్సయ్య పాల్గొన్నారు.

దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే పైళ్ల

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని పలు దేవాలయాలను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సోమ, మంగళవారాలు సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు దసరా ఉత్సవాలను నిర్వహించే కేంద్రాల వద్దకు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల జిల్లా చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా చైర్మన్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈనెల 29న ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభ పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక స్టేడియం సమీపంలో సాయి ప్రశాంత్ వెంచర్‌లో సభా స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29వ తారీఖున జరిగే సభకు సుమారు 50వేల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నామని, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించామని, అన్ని సౌకర్యాలను ఏర్పరచడానికి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పార్కింగ్ స్థలాన్ని పరిశీలించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మొగలిగాని మల్లేశం, పట్టణ అధ్యక్షుడు పుట్ట.మల్లేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు మొరిగాడి. వెంకటేష్, కౌన్సిలర్ బేతి.రాములు, వందనపల్లి సర్పంచ్ కోటగిరి. పండరి, మార్కెట్ డైరెక్టర్ పత్తి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



దసరా ఉత్సవాల్లో ...కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలో శ్రీ రాంతడాక్ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గా మాతా మండపం, రామాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుష్ట శక్తులపై దైవం గెలిచిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండగని జరుపుకుంటామని తెలియజేశారు. అనంతరం హనుమాన్ వాడ దుర్గమాత ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకోగా కమిటీ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు,నాయకులు దుర్గా మాతా భక్తులు పాల్గొన్నారు.



అంజయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చౌడబోయిన అంజయ్య అకాల మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని ఆ పార్టీ ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజయ్య చిన్నతనం నుండి ఎర్రజెండా పట్టుకొని అనేక ప్రజాతంత్ర పోరాటాలలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాటంచేశారన్నారు. నమ్మిన సిద్ధాంతాన్ని, ఎర్ర జెండా విడువకుండ, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేశారన్నారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య సర్పంచ్ నవ్య శోభన్ బాబు, బీఆర్ఎస్ మండల నాయకులు వడ్ల నవ్య శోభన్ బాబు, నలమాస తులసయ్య, పిక్క గణేశ్, బుగ్గ నవీన్, కనకయ్య, పారుపల్లి సత్తయ్య, చౌడబోయిన సుధాకర్, గ్యార భాస్కర్, పొన్నాల లక్ష్మయ్య, బలరాం, గణేష్ పాల్గొన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అంజయ్య కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో పోతు ప్రవీణ్, చౌడబోయిన పరశు రాములు, పున్నబోయిన రవి, తేడు ఆంజనేయులు, బొడ్డు ఆంజనేయులు, ఆంజనేయులు, చంద్రయ్య ఉన్నారు.



ప్రకృతి పండుగ బతుకమ్మ: శ్రీనివాస్

నవతెలంగాణ-భువనగిరి

ప్రపంచంలో తీరొక్క పువ్వులతో నిర్వహించుకునే ప్రకృతి పండుగ తెలంగాణ బతుకమ్మ పండుగ అనిశివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. ముంబై తెలుగు సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం కొలివాడ సోయింగ్ ప్రాంతంలో నిర్వహించిన బతుకమ్మ పండుగ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ వ్యాపారములు, పనులు, ఉద్యోగ రిత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లినా నేటికీ మన తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతున్న ముంబాయి తెలుగు సమాజానికి అభినందనలు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



నల్గొండ జిల్లా బీజేపీ మాజీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, రాష్ట్ర సాగర భగీరథ ఆత్మ గౌరవ సంగం ట్రస్ట్ సభ్యులు రాసాల వెంకటేష్ మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ట్రస్ట్ భవన నిర్మాణానికి 2ఎకరాల స్థలంతో పాటూ రూ.2కోట్లు మంజూరు చేసినందుకు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జక్కిడి జంగారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చిత్ర సేనరెడ్డి, జక్కడి యాది రెడ్డి, లారీ బిక్షం, ఎడ్ల సత్తయ్య బొడ్డుపల్లి గాలయ్య, చింతకింది ఉష, కొండూరు ముత్యాలు, బొడ్డుపల్లి బిక్షమయ్య, బకారం వెంకటేశం, ఉప్పల అంజయ్య, సంద శ్రీకాంత్, దుర్గం జంగయ్య, రాసాల ఆంజనేయులు, సింగం కృష్ణ పాల్గొన్నారు.



అందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని బీఎన్ తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ రామకృష్ణ నందగిరి స్వాముల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భువనగిరి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఎంపిటీసి ఉడత శారద ఆంజనేయులు యాదవ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు డొంకిన ప్రభాకర్ గౌడ్, మాజీ పాల సంఘం చైర్మన్ మోర రామ్ రెడ్డి వార్డు సభ్యులు వల్లందాస్ పరమేష్ కుమార్ పాల్గొని దుర్గా మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసి అందరూ సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో ఉండాలని కోరారు.

కోమటిరెడ్డిని కలిసిన వీరేశం



నవతెలంగాణ -నకిరేకల్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సోమవారం కోమటిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుండి వచ్చిన వీరేశం పట్టణంలోని కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రచార రథాలకు పూజలు నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు వీరేశం ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూనిఫామ్స్ పంపిణీ

నవ తెలంగాణ- నకిరేకల్



మండలంలోని మంగళపల్లి, నరసింహపురం గ్రామాలకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ లో ఉన్న డ్రైవర్లకు మంగళవారం బిజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచుపల్లి గంగాధర్ రావు శ్రీదేవి దంపతులు యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ విషయంలో ఎటువంటి ఏమరపాటుకు గురి కాకుండా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల శ్రీను యాదవ్, ఎస్ఎంసి చైర్మన్ గునగంటి సురేష్ గౌడ్, యూనియన్ అధ్యక్షుడు కొప్పుల మైసయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మంద సైదులు, కార్యదర్శి మేడి సైదులు, కోశాధికారి జాల కోటిలింగం, ఇన్చార్జి మేడి విక్రమ్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.





విస్తరణ..విధ్వంసం..

- సాగుతున్న.. విస్తరణ పనులు
- నిండు నిర్లక్ష్యం.. పట్టించుకునే వారేరి
- మురికి కూపంలో బస్టాండ్ ప్రాంతం

నార్కట్ పల్లి పట్టణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని.. రోడ్డు విస్తరణజరుగుతుందని.. విద్యుద్దీపాల కాంతులతో ప్రకాశిస్తూ నార్కట్ పల్లి పట్టణం హైదరాబాద్ రోడ్డు బైపాస్ నుంచి కామినేని వరకు వెలిగిపోతుందని ఆశించిన పట్టణ ప్రజలకు విస్తరణ పనులు అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కొత్త చిక్కుల్ని తెచ్చిపెట్టింది. విస్తరణ పనులు పట్టణంలో విధ్వంసం సృష్టించింది. ఐదు నెలలుగా నత్తకు నడక నేర్పినట్టుగా రోడ్డు విస్తరణ పనులు సాగడంతో పట్టణ ప్రజలు మండలంలోని వాహనదారులు విసిగి వేసారి పోయారు రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువలు నిర్మించాల్సి ఉంది. వాటి కోసం గొంతలు తవ్వి వదిలేశారు. విస్తరణ కాస్త విధ్వంసంగా మారింది. మురికి కాలువ కోసం గుంతలు తవ్వి మురికి నీటిని రోడ్డుపై వదిలేశారు.

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

పాత జాతీయ రహదారి-9నార్కట్ పల్లి పట్టణంలోని రోడ్డు విస్తరణకోసం రూ.22 కోట్లలకుప్రతిపాదనలు పంపారు. రూ.16 కోట్లతో నిర్మాణ పనులు మంజూరై ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది ఏప్రిల్ 20న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. మే28న పనులు ప్రారంభించారు.పాత 9వజాతీయ రహదారి విస్తరణ పనులు ఇంజనీర్ల నిర్లక్ష్యం. కాంట్రాక్టర్ కక్కుర్తి తో విస్తరణ కాస్త విధ్వంసంగా మారింది. తన మనసుకి ఏది తోచితే ఆ పని చేసి మధ్యలోనే వదిలేస్తున్నారు . రోడ్డు కు ఇరువైపులా ఉన్న పాత కట్టడాలు, విద్యుత్ స్తంభాలు, చెట్లను తొలగించడం. రోడ్డు విస్తరణ కావాల్సిన 50 ఫీట్ల దూరాన్ని మార్కింగ్ చేసుకోవడం వంటివి చేసుకొని. పాత రోడ్డును ఒకవైపు తవ్వి రోడ్డును ఏర్పాటు చేస్తూ మరోవైపు పాతరోడ్డులో వాహన రాకపోకలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. కానీ దీనికి భిన్నంగా ముందస్తుగా పాత రోడ్డును తోవ్వేశారు. రోడ్డు నిర్మాణం చేసేందుకు ముందుగా ఒకే లేవల్ చేస్తామని నాసిరకం మట్టితో మట్టి దిబ్బలు ,రాళ్లకుప్పలు తేడా లేకుండానే రోడ్డుపై వేసి రోలర్లతో తొక్కించారు. రోడ్డునిర్మాణ పనులు శాస్త్రీయంగా లేవని, రోడ్డు నిర్మాణం జరిగి 50 ఫీట్ల దూరంలో ఉన్న షాపులలో వర్షపు నీరు చేరే ప్రమాదం ఉందని వ్యాపారస్తులు స్థానిక శాసనసభ్యులు వద్ద మొరపెట్టుకున్నారు. దీంతో వేసిన మట్టిని మళ్లీ జేసీబీలో తవ్వి మట్టిని ఎత్తారు. మట్టిని వేయడం ఎత్తడం శరమాములుగా మారింది. మునుగోడు చౌరస్తా నుంచి రోడ్డుపై కంకర పరిచి మధ్యలో డివైడర్ నిర్మిస్తామని. నెలల తరబడి రోడ్డు వేయకుండా వదిలేశారు. దీంతో ద్విచక్ర వాహనదారులు మహిళలు, వాహనాలపై నుంచి కిందపడి గాయాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న క్రమంలో ఎలాంటి ప్రమాదాలు కలగకుండా ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులుఏర్పాటు చేయాల్సి ఉండగా. ఆర్ అండ్ బీ అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ అవేమీ పట్టకుండాపనులు మొదలుపెట్టారు.

సాగుతున్న.. విస్తరణ పనులు..

జాతీయ రహదారి హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే మార్గమధ్యంలో నార్కట్ పల్లి పట్టణం ఉన్నది.రూ.16 కోట్లతో పాత జాతీయ రహదారి-9నిరోడ్డు మధ్యలో నుంచి 50 ఫీట్ల దూరంతోబటర్ ఫ్లయి విద్యుద్దీపాలతో నిర్మాణం జరిగే విధంగా ప్రణాళిక రూపొందించారు. పనులు ప్రారంభమై ఐదు నెలలు పూర్తి కావస్తున్నా నేటికీ ఏ ఒక్క పని కూడా పూర్తి కాలేదు. కేవలం ఉన్న రోడ్డును తవ్వేసి అతి కష్టం మీద 50 ఫీట్ల లోపు ఉన్న కట్టడాలను తొలగించడం , చెట్లను తొలగించడం మినహా ఏ పని ముందుకు సాగడం లేదు. నిర్మాణ పనులు పరిరక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు తమకేమీ పట్టనట్టు చూచిచూస్నట్టుగా వ్యవహరిస్తులనుతో కాంట్రాక్టర్ ఇష్టం వచ్చిన విధంగా తనకు తోచిన విధంగా పనులు చేస్తున్నారు. కాలువల కోసం గుంతలు తీయడం, రోడ్డు విస్తరణ లో భాగంగా మట్టిని పోయడం కంకర పరచడం నాణ్యత లేని పనులు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. రోడ్డుపై ఉన్న గుంతలు, దుమ్ముతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

నిండు నిర్లక్ష్యం.. పట్టించుకునే వారేరి

రూ.16 కోట్లతో ప్రారంభించిన విస్తరణపనులకు ఆర్అండబీ ఇంజనీరింగ్ అధికారులునిత్యం పర్యవేక్షించాల్సిన అవసరం ఉండగాఅవేమీ పట్టించుకోవడంతో కాంట్రాక్టర్ తమకుఇష్టం వచ్చిన తరహాలో రోడ్డును తవ్వేయడం అదేమట్టిని రోడ్డుకు ఇరువైపులా వేసి సరిచేస్తున్నాడు. రోడ్డును తొవ్వేటప్పుడు దుమ్ములేవకుండా నీటినితో తడపాల్సి ఉండగా కంటి తుడుపు చర్యలా ఎప్పుడో ఒకసారి రోడ్డు మధ్య నుంచి నీటిని చల్లుకుంటూ వెళ్తున్నారు. రహదారిపై వాహనాలు రాకపోకలతో దుమ్ము ధూళితోవాహన దారులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి కాలువల కోసం తవ్విన గుంతలు సకాలంలో పని పూర్తి చేయకపోవడంతో పోలీస్ కాంప్లెక్స్ లో, తిరుమల కాంప్లెక్స్ లో, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో విస్తరణ విధ్వంసం గా మారిందనీ స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు..

మురికి కూపంలో బస్టాండ్ ప్రాంతం

రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బస్టాండ్, ఆర్టీసీ డిపో ను ఆనుకొని ఉన్న పాత మురుగు కాలువను తొలగించి నూతన కాల్వను నిర్మించేందుకు గుంతలు తవ్వారు. పాత కాలువ నుంచి వచ్చే మురికి నీటిని రోడ్డుపై వదిలేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా అవేమిపట్టనట్టు మురికి నీటిని రోడ్డుపైకి వదిలేశారు. నిత్యం స్థానిక బస్టాండ్ నుంచి వందలాది బస్సులు విద్యార్థులు, ఉద్యోగులు, రాకపోకలు జరుపుతుంటారు. దీంతో బస్టాండ్ ప్రాంతమంతా మురికి కూపంగా మారింది. దుర్వాసన వెదజల్లుతూ. వచ్చే పోయే వారిపై మురికి నీరు పడడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

స్పందించని ఇంజనీరింగ్ అధికారులు

రోడ్డు విస్తరణ పనులు ఇష్టంవచ్చినట్టుగా అస్తవ్యస్తం చేస్తూ నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు పనితీరుపై ఆర్ అండ్ బి డివిజన్ ఇంజనీర్ సుధాకర్, సహాయ ఇంజనీర్ సంతోష్ లకు నవతెలంగాణ వివరణ కోసం ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు.

దుమ్ము, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నాం
పండ్ల వ్యాపారి బి. వెంకన్న



పట్టణంలో రహదారి విస్తరణ పనులుసాంకేతిక పరిజ్ఞానంతో,అది కారులపర్యవేక్షణలో జరగకుండా కాంట్రాక్టర్ఇష్టం వచ్చినట్టుగా వ్యవహడడంతో దుమ్ము, , దూళి దుర్వాసనతో రోడ్డుపై వ్యాపారం చేసుకోలేకపోతున్నాం. విస్తరణ పనులను వేగవంతం చేసి దుమ్ము ధూళి లేకుండా నీటిని చల్లాలి. అధికారుల పర్యవేక్షణలో నాణ్యమైన పనులు చేయాలి.

ఎండిపోతున్న వరి పొలాలు

- రోజురోజుకు తగ్గుతున్న భూగర్భజలాలు
- ఒక్క తడికన్నా ఇస్తే బాగు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు కళ్ళ ముందలే ఎండిపోతుంటే వాటిని కాపాడుకోలేక రైతులు అనేక బాధలు పడుతున్నారు.సాగర్ ఆయకట్టు పరిధిలో బావులు, బోర్ల ఆధారంగా వరి నాట్లేసిన రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. సాగర్ జలాశయంలో నీటి రాక జాడలేదు. మరోవైపు రోజురోజుకు తీవ్రమవుతున్న ఎండకు నాటు వేసిన పొలాలు ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.మండలపరిధిలోని తొగర్రాయి, గణపవరం, కాపుగల్లు, రామలక్ష్మీపురం తదితర గ్రామాల్లో నాటేసిన పొలాలకు నీరందక ఎండిపోతున్నాయి.మండలపరిధిలోని పొగర్రాయి గ్రామానికి చెందిన కన్నెబోయిన శ్రీను ఏడు ఎకరాలు పంటను సాగు చేశాడు. సాగర్ నీరు అందక 7 ఎకరాల పొలం మొత్తం ఎండిపోయింది. సుమారు రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. ఎండిపోతున్న పొలాలను రక్షించుకునేందుకు సాగర్ నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆయకట్టు ప్రాంతంలో కరువు తరుముకొస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఇటీవల ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోవడం,వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు కూడా తగ్గాయి. ఫలితంగా బోర్లు,బావుల కింద వేసిన వరి పొలాలు ఎండిపోతున్నాయి.సాగర్ నీరు వదిలిన చివరి భూములకు నీరందక ఎండుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గణపవరం క్రాస్ రోడ్ వద్ద మేళ్లచెర్వుకు వెళ్లే ప్రధాన రహదారిపై ధర్నాలు కూడా చేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం సాగర్ ఆయకట్టు ప్రాంతంలో గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి.ఆయకట్టు ప్రాంతంలో గతంలో ఎనలేని విధంగా కరువుఛాయలు తరుముకొస్తున్నాయన్న భావనలో రైతులు ఉన్నారు.

మునుగోడులో సీపీఐకి సీటు ఇస్తే పొత్తు

- లేదంటే కాంగ్రెస్‌తో స్నేహ పూర్వక పోటీకి ఏకగ్రీవంగా తీర్మానం

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా బలమైన పార్టీ క్యాడర్,గతంలో నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన సీపీఐకి కాంగ్రెస్ పార్టీ తో కుదిరే పొత్తులో మునుగోడు సీటు కేటాయించాలని లేదా స్నేహ పూర్వక పోటీ చేసేందుకు అనుమతి ఇవ్వాలని సీపీఐ నల్లగొండ జిల్లా కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను వివరించారు. నల్గొండ జిల్లాలో బలమైన ఉద్యమ చరిత్ర ఉన్న మునుగోడు స్థానాన్ని సీపీఐ కేటాయించాలని లేని పక్షంలో సొంతంగా పోటీ చేసేందుకు అనుమతి ఇవ్వాలని జాతీయ,రాష్ట్ర కమిటీలను జిల్లా కౌన్సిల్ సమావేశంలో కోరారు. 2018 ఎన్నికలో కాంగ్రెస్ పార్టీతో పెట్టుకున్నా చివరి క్షణంలో సిపిఐ కి కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ సిటు తీసుకోవడం జరిగిందని మళ్ళీ పొత్తుల పేరుతో సిపిఐ కి తీవ్ర అన్యాయం చేస్తున్నారని పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో సిపిఐకి సీటు కేటాయించాలని లేనిపక్షంలో సొంతంగా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యురాలు గిరి రమ అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,ఉజ్జిని యాదగిరి రావు,జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరాస్వామి, ఆర్ అంజచారి,బొల్లురి నర్సింహా, టీ. వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య, గురుజా రామచంద్రం, బొద్దుపల్లి వెంకట్ రమణ పాల్గొన్నారు.

గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలు



నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. జమ్మి ఆకును పెట్టి వారు దసరా శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, తెరాస చిట్యాల పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై మంగళవారం వివిధ పార్టీలకు చెందిన కొడిదల ఎల్లయ్య,చంద్రం, వెంకన్న,ఉప్పలయ్య, రవి, సందీప్, ప్రవీణ్, సతీష్,రాజు,యాకన్న, సాయిలు, నరసింహస్వామి, కాశీం,మల్లయ్య,బిక్షం,అంజయ్య, వెంకట్‌రెడ్డి,సందీప్, భాస్కర్, రాజు, బాలకృష్ణ,సన్నీ, భద్రయ్య, లింగయ్య అధ్వర్యంలో,సుమారు 50 కుటుంబాలు తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, గూడ నాగరాజు చొరవతో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆపార్టీ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు.మండలంలో రాజకీయ నిశ్శబ్ద విప్లవం కొనసాగుతుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీ ఇవ్వనుందని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ మొహమ్మద్ హఫీజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, బర్ల సోమనర్సయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుర్ర శ్రీను, గ్రామశాఖ అధ్యక్షులు టికియా,గ్రామయూత్ అధ్యక్షులు కత్తుల రాకేష్, మోటే నర్సింహాస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు పేరాలనరేష్, కంబాల రాకేష, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మా రూటే.. సపరేటు

- అంతా మా యిష్టం
- బెల్టుషాపుల నిర్వహణలో వైన్స్ యాజమాన్యాల దందా మా లెక్కలు వేసే....?
- ఎన్నికల కోడైనా.... అధికారుల ఆదేశాలైనా.... మామూళ్లతో సరి..... ఆదేశాలు హరి

నవతెలంగాణ-గరిడేపల్లి

వడ్డించేవారు మనోళ్లయితే.....ఇంకేముంది అంతా మన ఇష్టమే కదా.... ఆడిగేవారే.... ప్రశ్నించేవారే... దందాకు సై... అంటే ఇక అడ్డేముంది... అది ఏ దందా అయి నైనా మూడు పువ్వులు ఆరుకాయలు అన్నట్లే కదా.....గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలోని మద్యం దుకాణాల యాజమాన్యం మారూటే సెపరేటన్న రేంజ్లో అక్రమ దందా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.... వీరు మద్యం సిండికేట్లలో గడించిన అనుభవాన్ని అంతా రంగరించి అమలుచేస్తున్నారు... కీతవారిగూడెం మద్యం దుకాణాల పరిధిలో నిర్వహించే బెల్టు షాపుల నుంచి అక్రమ మద్యం సరఫరా వరకు యదేచ్ఛగా దందా చేస్తున్నారు... ఇదేమటని ప్రశ్నించేవారు.... ఆక్రమాలకు అడుట్టవేసే అధికారులు మామూళ్ల మత్తులో తేలాడుతున్నారు... నెలరోజుల క్రితం వరకు అధికార పార్టీ అండదండలతో దందా సాగించిన వీరంతా ఇప్పుడు కూడా అదే లెవల్లో కొనసాగించటమే ఆశ్చర్యకరమైన విషయం...ఎందుకంటే ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉంది.. అయితే ఏమి మాకు ఎన్నికల కోడ్ అయినా... ఇంకే దైనా సరే మా లెక్కలు మాకుంటాయి.. అంటు దందాను సాగిస్తున్నారు.... వాడ వాడలా బెల్టు షాపులు జంకు గొంకు లేకుండా నడుపుతున్నారు. ఎన్నికల కోడ్ ప్రా రంభంలో సంబంధిత అధికారులు కాస్తంత హడావడి చేసి బెల్టు షాపులు బందు చేసినట్లు చేశారు.... కాని ముందు గేటు వేసి ఉంటుంది.. వెనక నుంచి దందా కొనసాగుతుంది. మద్యం ప్రియులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహణ సాగుతూనే ఉన్నాయి.. దీనిపై ఎవరైనా ఫిర్యాదు. చేస్తే అధికారలు రాక నిర్వాహకులకు ముందే సమాచారం అందుతుందంటే, -అధికారులు వైన్ యాజమాన్యం... బెల్టు షాపు నిర్వాహకులు ఎలాంటి రిలేషన్షిప్ మెయింటెన్ చేస్తున్నారో ఇట్టే తెలుస్తుంది. మద్యం దుకాణాల్లో మరి మరొక ముందడుగు వేసి ఖర్చు తగ్గించేందుకు మైనర్లతో మద్యం అమ్మకాలు సాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కీతవారిగూడెం మద్యం దుకాణాల పరిధిలో అనేక సమస్యాత్మక





గ్రామలున్నాయి. రాజకీయ చైతన్యవంతమైన ఈగ్రామాల్లో అడ్డు అదుపులేకుండా బెల్టు దుకాణాలలో మద్యం అమ్మకాలు చాటుగా సాగిస్తున్న ప్పటికి పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఎన్నికల వేళ సమస్యాత్మక గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటేమందో అందరికి తెలిసిందే. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో చిన్నచితక గొడవలు జరుగుతున్నాయి. అసలే ఎన్నికలు, ఈపరిస్థితులలో గ్రామాల్లో 24 గంటలు మద్యం బెల్టు దుకాణాల ద్వారా అందుబాటులో ఉంటుందంటే అధికారులు గ్రామాలకు ఏం మెసేజ్ ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలి

మండలంలోని కీతవారిగూడెం మద్యం దుకాణాల పరిధిలోనే అధిక సంఖ్యలో సమస్యాత్మక గ్రామాలున్నాయి. రాజకీయచైతన్యంతో సమస్యాత్మక గ్రామాలుగా పొనుగోడు, వెలిదండ, తాళ్లమొల్కాపురం, కోనాయిగూడెం, రంగాపురం, కొత్తగూడెం, రాయినిగూడెం లాంటి గ్రామాలున్నాయి. గతంలో అనేకసార్లు ఎన్నికల సమ యంలో ఘర్షణలు జరిగిన సంఘటనలున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా కొద్ది ఈ గ్రామాల్లో రాజకీయ వేడి కూడా పెరుగుతుంది. ఇలాంటి సమ యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో సంబంధిత అధికారులు సమస్యాత్మక గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహణను అడ్డుకోకుంటే గొడవలు జరిగే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలను ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు గతంలో అనేకసార్లు కల్తీ మద్యం లభ్యమైన సంఘ టనలు కూడా ఉన్నాయి. ఎన్నికల సమయంలో లాభాలకోసం అక్రమ మద్యం అమ్మకాలు జరిగే అవకాశం కూడా లేకపోలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

బెల్టు షాపులలో అధిక ధరలు

గ్రామాల్లో నిర్వహించే బెల్టు దుకాణాలలో ఎంఆర్పి కంటే 20 నుంచి 30 రూపాయల వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మద్యం దుకాణంలో దొరకని మందు బెల్టుషాపుల్లో దొరుకుతుందంటే పరిస్థితి ఏమిటో అర్థమవుతుంది. మద్యం దుకాణం నుంచి బెల్టుషాపులకు సరఫరా చేసే మందుకు ప్రతి క్వార్టర్కు 10 నుంచి 20 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు బెల్టు షాపులు నిర్వహకులు చెబుతున్నారు. దీంతో తాము కూడా మరో 20 రూపాయలు అదనంగా వసూలు చేయటంతో ప్రతి బాటిల్కు 30 నుంచి 40 రూపాయలు మద్యం ప్రియులపై భారం పడుతుంది. ఇదంతా కళ్లకు కట్టినట్లు కనపడుతున్నా వాస్తవాలు తెలిసినా వ పట్టించుకోవాల్సిన అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారు. ఒక్కొక్క మద్యం దుకాణం పరిధిలో బెల్టుషాపుల ద్వారా మద్యం ప్రియుల నుంచి ఆక్రమంగా లక్షల రూపాయలు ఆదాయాన్ని వైన్ షాపు యాజమాన్యం దోచుకుంటున్నారనేది వాస్తవం. మద్యం ప్రియులు ఎన్ని ఆరోపణలు చేసినా, అధికారులకు పిర్యాదులు చేసినా ఫలితం మాత్రం శూన్యం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈసమయంలోనైనా ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలుచేసి గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహణను అడ్డుకుని తమ విధులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మిర్యాలగూడలో ఫ్లాగ్‌మార్చ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

జరగబోయే అసెంబ్లీ ఎన్నికల గాను శాంతి భద్రతల దృశ్య ప్రజలకు అవగాహన కల్పించేందుకు వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు పట్టణంలోని కలలు వాడి గాంధీనగర్ సుందర్ నగర్ మెయిన్ బజార్ ప్రాంతాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. శాంతి భద్రతల దృశ్య ప్రజలకు అవగాహన కల్పించేందుకు కవాతు నిర్వహించినట్లు వన్ టౌన్ సిఐ రాఘవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శీను నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అసమర్ధ పాలనపై మార్పు కోరుకుంటున్నారు: కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కేసీఆర్ అసమర్థపాలనతో విసుగుచెందిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వలిగొండ మండలంలోని వర్కట్ పల్లి, గోకారం గ్రామాల్లో ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను ప్రతీ ఒక్కరికి వివరిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ మార్క్ మొదలైందని ఇక రాబోయే ప్రభుత్వం అని, స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసారని బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకి గుర్తింపు ఉండదని పైళ్ల శేఖర్ రెడ్డి వెళ్తే అపాయింట్మెంట్ కూడా ఇవ్వరని ఇలాంటి అసమర్ధ శాసనసభ్యుడు నియోజకవర్గానికి అవసరం లేదని జనం మార్పు కోరుకుంటున్నారన్నారు. వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరిన పలువురు కార్యకర్తలను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు.



కాంగీ 'రేసు'లో ఎవరు?

- టికెట్ నాదే అంటున్న రమేశ్‌రెడ్డి
- మౌనంగా మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి
- నేడు అభ్యర్థుల ప్రకటన....?
- కాంగ్రెస్ ఆశావహుల్లో టెన్షన్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట టికెట్‌పై ఉమ్మడినల్లగొండ జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. టికెట్ ఆశిస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డిలు టికెట్ కోసం ఎదురుచూస్తున్నారు. పార్టీలో సీనియర్ గా ఐదు సార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా చేసిన దామోదర్‌రెడ్డిపై రమేశ్‌రెడ్డి పట్టు సాధించే దిశగా వ్యవహరిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవరనేది సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.నేడు విడుదల కానున్న జాబితాలో జిల్లాలో కాంగ్రెస్ స్నేహ హస్తం ఎవరిపై ఉంటుందో అంతుచిక్కడం లేదు.జిల్లాలోని సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గాలలో టికెట్లు ఆశిస్తున్న వారిలో ఎవరికి టికెట్ దక్కనున్నదో.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆశీస్సులు ఎవరికి ఉంటాయోనని ఆ పార్టీ నేతల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. కేవలం కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా బీఆర్ఎస్,బీజేపీ,బీఎస్పీతో పాటు ప్రజల్లో కూడా ఇదే రకమైన టెన్షన్ నెలకొంది.ముఖ్యమంత్రి కేసీఆర్ టికెట్లు ప్రకటించి...అభ్యర్థులకు బీఫామ్ లు ఇచ్చి వేగవంతంగా దూసుకు పోతున్న నేపథ్యంలో నెలలు గడుస్తున్నా అభ్యర్థుల ప్రకటనపై స్పష్టత రాకపోవడంతో కాంగ్రెస్‌లో ఉత్కంఠ అంతకంతకు పెరుగుతుంది.ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్,బీజేపీ,బీఎస్పీలు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి.కాంగ్రెస్‌లో మాత్రం అభ్యర్థుల ప్రకటన ఆలస్యం కావడంతో ఆశావహులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఈ విధంగా ముందెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈసారి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంది. ఈ క్రమంలోనే పలు రకాల సర్వేలను పూర్తి చేసింది. తద్వారా అభ్యర్థుల బలబలాలపై అంచనాకు వచ్చింది. ఈ క్రమంలో గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయించే అవకాశం కనిపిస్తుంది .ప్రధానంగా జిల్లాలో నాలుగు స్థానాలలో సూర్యాపేట,తుంగతుర్తి స్థానాలు మినహా కోదాడ,హుజుర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిక చేసిన విషయం తెల్సిందే. ఇప్పటికే వడపోసిన జాబితాను స్టేరింగ్ కమిటీ రాహుల్‌గాంధీ అనుమతి కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. కాగా నేడు రెండవ జాబితాను తప్పనిసరిగా విడుదల చేస్తారని ప్రచారం జరుగుతోంది. జాబితా ప్రకటన ఒక్కరోజే మిగిలి ఉండడంతో ఆశావహుల్లో నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంతాలలో టికెట్ పోరు మహాభయంకరంగా ఉన్నది. ఇందులో దామోదర్‌రెడ్డి మాత్రం తన సీనియార్టీ, సిన్సియారిటీతోనే టికెట్ వస్తుందనే భరోసా లో ఉన్నారు.ఈ క్రమంలో ఆయన అధిక శాతం ఢిల్లీలోనే ఉండి టిక్కెట్ కోసం పోరాడుతున్నారు.

ఇక రేవంత్‌రెడ్డి కోటాలో టికెట్ ఆశిస్తున్న రమేశ్‌రెడ్డి కూడా వెనక్కు తగ్గడం లేదు. ఆయన కూడా ప్రచార రథాలను సిద్ధం చేసుకున్నారు.కొన్ని రోజుల నుండి దామోదర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి ల మధ్య టికెట్ వార్ తారాస్థాయికి చేరుకుంది. వాస్తవంగా పార్టీలో రమేశ్‌రెడ్డి చేరి ఉండకపోతే సూర్యాపేట టికెట్ కేటాయింపులో దామోదర్‌రెడ్డి ఇంతగా ఎదురుచూసే పరిస్థితి ఉండక పోయేదనే అభిప్రాయం దామన్న వర్గీయుల్లో నెలకొంది. ప్రధానంగా రమేష్ రెడ్డి టికెట్ విషయంలో రేవంత్‌రెడ్డితో స్టేరింగ్ కమిటీపై తీవ్రమైన ఒత్తిడి



తీసుకొస్తున్నారు.అవతల ఉన్నది సీనియర్ నాయకుడు తోపాటు కరుడుగట్టిన కాంగ్రెస్ వాది దామోదర్‌రెడ్డి ఉన్నప్పటికీ ఇప్పుడు గాని తాను టిక్కెట్ సాధించుకో లేకపోతే తనకి ఇవే చివరి ఎన్నికల అవుతాయనే అభిప్రాయంలో రమేశ్‌రెడ్డి ఉన్నట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో ఆయన నియోజకవర్గంలో ప్రచార రథాలతో ప్రచారం చేయడంతో పాటు ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజల మద్దతు కూడా కట్టుకుంటున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో దామోదర్ రెడ్డి వెంట ఉన్న కొంతమందిని తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. వీటిని దామోదర్‌రెడ్డి మౌనంగా వీక్షిస్తున్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీలో కింగ్ మేకర్‌గా పేరుగాంచిన ఉప్పు నూతల పురుషోత్తంరెడ్డి లాంటి తలపండిన రాజకీయ నాయకులనే తన ఎత్తుల ద్వారా చిత్తు చేసిన దామోదర్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక టికెట్ ఆయనకే కేటాయించారా అనే ధీమాతో ఆయన వర్గీయులు ఉన్నారు.సునామీ వచ్చే ముందర వాతావరణం ప్రశాంతంగా ఏ విధంగా ఉంటుందో అదే తరహాలో దామోదర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారా..? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ప్రధానంగా గతంలో కాంగ్రెస్ అధిష్టానం దామోదర్ రేడ్డి కి టికెట్ కేటాయించక పోవడంతో తుంగతుర్తి నుండి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి ఆయన రికార్డు సాధించిన విషయం తెలిసిందే.కాగా ఆనాడు కాంగ్రెస్ శాసనసభ్యులు అసెంబ్లీలో అడుగు పెట్టడానికి, ప్రతిపక్ష హోదా లభించడానికి ఒక ఎమ్మెల్యే తక్కువ గా ఉండడంతో ఆనాడు ప్రధాని పివి నరసింహారావు స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన దామోదర్‌రెడ్డికి ఫోన్ చేయడంతో ఆయన కాంగ్రెస్‌లో చేరారు.నరనరాన కాంగ్రెస్ పార్టీ తో జీర్ణించుకు పోయిన దామోదర్ రెడ్డి టికెట్ అధిష్టానం ఎప్పుడో డిక్లేర్ చేసిందని ఆయన అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇందుకు అనుగుణంగానే దామోదర్‌రెడ్డి కూడా ఆవేశంగా కాకుండా మౌనంగా ఉంటూ రాజకీయ చదరంగంలో ఆచితూచి అడుగు వేస్తున్నారనే ప్రచారం నెలకొంది. కాగా నేడు వెలువడే జాబితా ప్రకటనలో దామోదర్‌రెడ్డి పేరు రావడం ఖాయమని ఆయన వర్గీయులు కొండంత దీమాతో ఉన్నారు. ఇరువురి మధ్య టికెట్ దోబూచులాడుతుంది. పార్టీలో సీనియర్ గా పేరుగాంచిన దామోదర్ రెడ్డి ఉమ్మడి జిల్లాలో ఏకచత్రాధిపత్యం వహిస్తూ రాజకీయాలలో చక్రం తిప్పిన ఆయనకు రమేశ్‌రెడ్డి కంటిపై కునుకు లేకుండా చేస్తున్నారనే చర్చ నడుస్తుంది. ఇదే విషయంపై రమేష్ రెడ్డి స్పందిస్తూ సీనియర్ నాయకుడిని బాధ పెట్టడం తనకు ఇష్టం లేదని ఈ విషయంలో బాధ ఉన్నప్పటికీ తన రాజకీయ భవిష్యత్ కూడా చూసుకోవాల్సిన అవసరం ఉంటుందని పేర్కొంటున్నారు. అదేవిధంగా దామోదర్ రెడ్డి వ్యూహం ఏ విధంగా ఉంటుందో అని కాంగ్రెస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు వేచి చూస్తున్నారు. ఇద్దరిలో ఎవరికి టికెట్ రాకపోయినా రెబల్‌గా పోటీలో ఉంటారా..? లేకపోతే కలిసిపోయి పని చేస్తారా..? అనే లక్ష ప్రశ్నలు నియోజకవర్గాన్ని తొలుస్తున్నాయి.మరి ఈ క్రమంలో నేడు విడుదలయ్యే రెండవ విడత జాబితాలో సూర్యాపేట పేరు ఉంటుందా..? ఉండదా...? అనే సందిగ్ధత నెలకొంది. అదేవిధంగా తుంగతుర్తి నుండి అద్దంకి దయాకర్,వడ్డేపల్లి రవి,పిడమర్తి రవి, జ్ఞానసుందర్,కృష్ణవేణి తదితరులు టికెట్ ఆశిస్తున్నారు.ఈ రకంగా ప్రతి స్థానం నుండి పోటీ అధికంగా ఉండడంతో టికెట్లు రాని వారు రెబల్ గా పోటీ చేస్తారేమో నన్న భయం కాంగ్రెస్‌కు పట్టుకున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే అసంతృప్తులను బుజ్జగించే పనిలో ఉన్నట్లు సమాచారం. వీరిని నిలువరించాలనే ఉద్దేశంతోనే రెండో జాబితాలో పేర్లు ప్రకటించక పోతే నామినేషన్ల పక్రియ ప్రారంభంగానే మూడవ జాబితా అప్పుడుప్రకటించే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.ఏదేమైనప్పటికీ కాంగ్రెస్ నుండి జాబితా విడుదల కోసం ఆ పార్టీ ఆశావహులే కాకుండా బీఆర్ఎస్ కూడా ఉత్కంఠంగా ఎదురు చూస్తోంది.మరి నేటి జాబితాలో అదృష్టం ఎవరిని వరిస్తుందో ఇంకా కొన్ని గంటలు ఆగాల్సిందే.



బతుకమ్మ సంబురాల్లో కుంభం స్ఫూర్తిరెడ్డి



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా పూలను పూజించి పకృతిని ప్రేమించే గొప్ప పండుగ మన బతుకమ్మ పండుగ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె స్ఫూర్తి రెడ్డి అన్నారు ఆదివారం పురపాలక కేంద్రంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని బతుకమ్మ ఆటలు ఆడినారు మాట్లాడుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో ఎంగిలిపూల బతుకమ్మ ప్రారంభమై 9 రోజులపాటు బతుకమ్మ సంబరాలు నిర్వహించి సద్దుల బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని చాటి చెప్పే తీరొక్క రంగులతో తీరొక్క పువ్వులతో జరిగే బతుకమ్మ పండుగ సంబురాలను అంబరాన్ని అంటే విధంగా తెలంగాణ ఆడబిడ్డలు అత్యంత ఉత్సవాలతో బతుకమ్మను ఘనంగా నిర్వహించారు ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదో వార్డు కౌన్సిలర్ మోటే రజిత రాజు బాణమతి విష్ణు తడక వెంకటేశం, భారత లవ కుమార్, గునిగంటి వెంకటేశం, రమేష్, ఆదర్శ యూత్ అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు, నగేష్, లింగస్వామి, వీరేశం, జింకల కుమార్ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి కేసీఆర్ కుటుంబానికి లేదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి సీఎం కేసీఆర్ కుటుంబానికి లేదని టీపీసీసీ మాజీ అధ్యక్షులు, నల్గొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో చింతలపాలెం మండలం తమ్మవరం ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు మారుడి సంధ్యా మోహన్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మెడలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించి విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రంలో అనేక మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూ ఢిల్లీ స్థాయిలో లిక్కర్ వ్యాపారంలో కేసులు నమోదై ఉన్న కేసీఆర్ కుటుంబం రాహుల్‌గాంధీ లాంటి త్యాగాల కుటుంబాన్ని విమర్శించడం సూర్యునిపై ఉమ్మి వేయడమేనన్నారు. దేశంలో త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని, తదుపరి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ సారథ్యంలోని కూటమి అత్యధిక స్థానాలు గెలుపొంది రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 70 నుంచి 75 స్థానాలు గెలుపొంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.ఇప్పటికే ఈ విషయంపై పలు జాతీయ ఛానళ్ల సర్వే రిపోర్టులను వెలువడిస్తున్నాయని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విసిగి వేసారి పోయిన ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా 50 వేల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని మరొక మారు దీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఈ దఫా ప్రగతి, ప్రశాంతత ఒకవైపు అవినీతి, అక్రమాలు , దౌర్జన్యాలు మరోవైపు మధ్య ఎన్నికల్లో పోటీ ఉంటుందన్నారు.పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి,



నాయకులు గుజ్జుల శ్రీనివాసరెడ్డితో పాటు మరో 50 మంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనా రవి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి,రాష్ట్ర నాయకులు అల్లం ప్రభాకర్‌రెడ్డి, ఎరగాని నాగన్నగౌడ్,అరుణ్‌కుమార్‌దేశముఖ్, తన్నీరు మల్లికార్జున్, మధిర ప్రతాపరెడ్డి, దాసా నాగేశ్వరరావు, కొణతం వెంకటరెడ్డి, జక్కులమల్లయ్య, గల్లా వెంకటేశ్వర్లు, నరాల కొండారెడ్డి, ఇంద్రారెడ్డి, బచ్చు రామారావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, బచ్చల కూరిబాబు, కే.మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ చైర్మెన్

పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతగాని లక్ష్మమ్మలు మంగళవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాపతినిధులు పాల్గొన్నారు.

దళితులు బతుకమ్మ ఆడొద్దంటూ అడ్డగింత

- అగ్రకుల పెద్దల సమక్షంలో పంచాయితీ దూషణ
- పోలీసులకు ఫిర్యాదు చేసిన దళితులు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

అగ్రకులాల వారు బతుకమ్మ ఆడే చోట దళితులు బతుకమ్మ అడరాదంటూ సద్దుల బతుకమ్మ రోజే దళిత మహిళలు బతుకమ్మలు పెట్టగా వేలేశారని మండల పరిధిలోని మిద్దనపల్లి లో ఆలస్యంగా వెలుగు చూసింది.ఆదివారం గ్రామంలో దళిత మహిళలు బతుకమ్మలతో చెరువు వద్ద కు రాగా దళితులు బతుకమ్మ లు తెచ్చారని దళితులు బతుకమ్మ అడకూడదు కదా అని తమ బతుకమ్మలను హడావుడి గా అగ్రవర్ణ మహిళలు బంధువులు నిమజ్జనం చేసి వెంటనే వెళ్లిపోయారు.మాతో కలిసి మీరు ఆడుతారా అంటూ అగ్రవర్ణాల మహిళలు కుల వివక్షను చూపించారని ఆరోపించారు.దళితులు బతుకమ్మ ఆడే విషయంపై మంగళవారం మాట్లాడేది ఉందంటూ గ్రామ పంచాయతీ వద్దకు పిలిచి దళితులపై దౌర్జన్యం చేశారంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో దళితులు పేర్కొన్నారు.దళితులకు సపోర్టు చేసినందుకు బీసీ కులస్తులపై కూడా అగ్రవర్ణాల వారు దౌర్జన్యంగా మాట్లాడారంటూ ఆరోపించారు. ఆలయ నిర్మాణం కోసం దళితుల విరాళాలు తీసుకున్న అగ్రకుల పెద్దలు దళితులను గుడిలోకి రావద్దని, హిందూ మతం పూజలు చేయొద్దని చెప్పడం పట్ల దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపట్ల కుల వివక్ష చూపిన కొందరిపై మంగళవారం స్థానిక దళిత నాయకుడు జ్ఞానసుందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించండి

- నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం కోరారు మంగళవారం మండలంలోని మర్రూరు గ్రామంలో టిఆర్ఎస్ టిడిపి పార్టీలకు పలువురు రాజీనామా చేసి వేముల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవాలంటే ఈసారి నియోజకవర్గ ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వెయ్యాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తుందని దుయ్యబట్టారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ వలిశెట్టి స్వప్న, మాజీ ఎంపీటీసీ బరిసెట్టి బాలరాజు, టిడిపి సీనియర్ నాయకులు కొండేటి రాములు, నర్సింగ్ మట్టపల్లి, ఉపసర్పంచ్ నకిరేకంటి నాగమ్మ ఆధ్వర్యంలో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం వీరేశం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి నరేందర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

వీరేశం సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వార్డు సభ్యులు జిల్లా రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ కొల్లు బుచ్చయ్య, నాయకులు సంద్ర సందీప్, దిగ్గోజు వెంకటాచారి, కొమ్ము లక్ష్మయ్య, పుట్ట దశరథ ,మాగి సైదులు, జిల్లా రామస్వామి, కొల్లు వివేక్ ,ఎర్ర భరత్, మోర్సు రాజు ,పుట్ట సందీప్, చింతమళ్ళ భరత్, పెరుమళ్ళ గణేష్, జిల్లా సందీప్, సంద్ర గోపి, ఒర్సు శ్రీను, మన్నెం సురేష్, అలకుంట్ల వెంకన్న, ఓర్సు వెంకటేష్ ,కొప్పు సందీప్, కొప్పు భరత్, పుట్ట సంపత్,జిల్లా రమేష్,మో సైదులు,నెలపట్ల సైదులు,కొల్లు రాములు,కొరివి కాషయ్య తదితరులకు వేముల వీరేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చందుపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని కందిమల్ల వారి గూడెం, పాదులవారిగూడెం వివిధ పార్టీలకు చెందిన 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..



నాగార్జునసాగర్ బీజేపీ అభ్యర్థిగా కంకణాల నివేదితరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గబీజేపీ అభ్యర్థిగా పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన కంకణాల నివేదిత రెడ్డి పేరుఖరారైంది. ఈ మేరకు ఈ నెల 22న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో ఆమె పేరు ప్రకటించారు.ఆమె భర్త కంకణాల శ్రీధర్ రెడ్డి బిజేపీ జిల్లా అధ్యక్షులు గా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు పెద్దకూతురు కావ్యశ్రీ ఇంటర్ నేషనల్ చెస్ ప్లేయర్, చిన్న కూతురు కీర్తిశ్రేయ జాతీయ స్థాయిలో బాస్కెట్ బాల్ ప్లేయర్, ఈమె 10 ఏళ్లగామండల కేంద్రం లో విశ్వనాథ్ స్పిన్నింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసి 1500 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. 2017 లో విస్ వేశ్వ రాయనేషనల్ ఇన్స్టిట్యూట్ఆఫ్ టెక్నాలజీ స్థాపించి ఎంతో మంది విద్యార్థులకుచేయూతను అందించారు.ఆ తరువాత 2018 లో సాగర్ నియోజకవర్గం లోబిజెపి అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు.అప్పటినుంచి పార్టీ లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.దీంతో ఎలాగైనా ఎన్నికల రంగంలో ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని దక్కించుకోవాలని పట్టుదలతో ఆమె పావులుకదిపారు.సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూసమయానుకూలంగా రాజకీయ భౌతిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకునిపార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి వుంటూ అధిష్టానం దృష్టిలో స్థానం సంపాదించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలో ఆమెకు సీటు ఖరారు కావడం తో మద్దతుదారులు సంతోషం వ్యక్తం చేశారు.

